జగనన్న సురక్షతో సత్వర సేవలు

మదనపల్లె : రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా సత్వరసేవలు అందుతాయని డీపీఓ, స్పెషల్ ఆఫీసర్ ధనలక్ష్మి తెలిపారు. మంగళవారం ఎంపీడీఓ భానుప్రసాద్ అధ్యక్షతన మండలపరిధిలోని అంకిశెట్టిపల్లె, వలసపల్లె గ్రామసచివాలయాల పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. డీపీఓ ధనలక్ష్మి మాట్లాడుతూ... అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమమే లక్ష్యంగా ఇంటింటికీ ప్రభుత్వ పథకాలు లేదా పత్రాల కోసం సంబంధించిన సమస్యలపై ప్రతి ఇంటిని సర్వే చేయించడం జరిగిందన్నారు. సర్వేలో ప్రజలు పేర్కొన్న సమస్యలు పరిష్కరించేందుకు, కోరిన సర్టిఫికెట్లు అందించేందుకు ఆయా సచివాలయాల పరిధిలో ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నామన్నారు. జగనన్న సురక్ష పేదలకు వరం లాంటిదని, అర్హులైన ఏ ఒక్కరికి అన్యాయం జరగకూడదన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి దీనిని ప్రవేశపెట్టారన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పసుపులేటిరమణ, తహసీల్దార్ మహబూబ్‌చాంద్, ఈఓపీఆర్డీ వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

కురబలకోటలో..

కురబలకోట : జగనన్న పథకాలతో ఎందరో జీవితాలు మారుతున్నాయని మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు బైసాని చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీపీ బి దస్తగిరి అన్నారు. మంగళవారం చింతమాకులపల్లె సచివాలయం వద జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమం చివరి సభలో వారు మాట్లాడుతూ జగనన్న సురక్షతో ప్రభుత్వ పాలన ప్రజలకు మరింత చేరువైందన్నారు. రానున్న ఎన్నికల్లో మరోసారి జగనన్న ప్రభుత్వాన్ని ఆదరించాలన్నారు. జెడ్పీటీసి బైసాని జ్యోతి, డీఆర్. ఉమాపతిరెడ్డి, వైస్ ఎంపీపీ ఎన్వీఆర్, నార్లపల్లె కోళ్లవాసుదేవరెడ్డి, జెసీఎస్ ఈశ్వర్‌రెడ్డి, విశ్వనాథ రెడ్డి, బండపల్లె కష్టారెడ్డి, ఆనందకుమార్, ఎంపీడిఓ దిలీప్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసమే..

పెద్దతిప్పసముద్రం : ప్రజా సమస్యలను పరిష్కరించడమే జగనన్న సురక్ష ప్రధాన ఉద్దేశమని ఎంపీపీ మహమూద్, జెడ్పీటీసీ శివన్న, జేసీఎస్ కన్వీనర్ డ్రిప్ రమణ, వ్యవసాయ సలహా మండలి జిల్లా సభ్యుడు కుమార్‌రెడ్డి, కన్వీనర్ సుబ్బరాం అన్నారు. మంగళవారం మండలంలోని కాట్నగల్లు సచివాలయంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో సర్పంచ్‌లు మిట్టపల్లి అనసూయమ్మ, పూల గిరీష్, ఎంపీటీసీ వెంకటరమనమ్మల సమక్షంలో ఎంపీడీవో గిరిధర్‌రెడ్డి, తహశీల్దార్ విద్యాసాగర్‌లు లబ్దిదారులకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.



రామసముద్రంలో ధృవపత్రాలు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు

పేదలకు వరం

పెద్దమండ్యం : జగనన్న సురక్ష కార్యక్రమం పేదలకు వరంలాంటిదని ఎంపీపీ గుర్రం పూర్ణచంద్రిక అన్నారు. మండలంలోని వెలిగల్లు గ్రామ సచివాలయం వద్ద మంగళవారం సర్పంచ్ చిట్టిమాని సరస్వతి, ఎన్‌వోపల్లె సచివాలయం వద్ద సర్పంచ్ పద్మావతిల అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి లక్ష్మీపతి, తహశీల్దార్ రాము, ఎంపీడీవో శ్రీధర్‌రావు, వెటర్నరీ డాక్టర్ విక్రమ్‌రెడ్డి, జెఎస్‌వి కన్వీనర్ రెడ్డెప్పరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఉచిత సేవలు

కేవీపల్లె : జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు ఉచిత సేవలు అందిస్తున్నట్లు తహసీల్దార్ నరసింహులు అన్నారు. మంగళవారం మండలంలోని గర్నిమిట్ట, కేవీపల్లెలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎలాంటి రుసుము లేకుండా 11 రకాల ప్రభుత్వ సేవలు ఉచితంగా అందిస్తున్నామని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ ఈశ్వరమ్మ, ఏఎంసీ చైర్మన్ యల్లయ్య, ఎంపీడీవో ఉపేంద్రరెడ్డి, గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ పొత్తపు సతీష్‌రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు సైపుల్లాఖాన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కలకడ: ధ్రువపత్రాలు అందజేస్తున్న ఎంపీపీ శ్రీదేవి, జెడ్పీటీసీ సభ్యురాలు హారిక

అర్హులకు సంక్షేమ పథకాలు

కలికిరి : జగనన్న సురక్ష పథకంలో భాగంగా అందించే ధృవపత్రాలతో పేదలకు సంక్షేమ పథకాలలో లబ్ది చేకూరుతుందని మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ నల్లారి తిమ్మారెడ్డి అన్నారు. మండలంలోని కలికిరి-1, మునెళ్ళపల్లి గ్రామ సచివాలయాల్లో మంగళవారం జగనన్న సురక్ష క్యాంప్‌లు నిర్వహించారు. ఎంపీపీ నూర్జహాన్, జెడ్పీటీసీ సభ్యురాలు పద్మజ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రమేష్ కుమార్ రెడ్డి, సర్పంచ్‌లు వెంకటరెడ్డి, ప్రతాప్ రెడ్డి, జహీద, ఎంపీటీసీ సభ్యురాలు షాహీనా, జేసీఎస్ కన్వీనర్ రెడ్డెప్ప, తహసీల్దారు భాగ్యలత, ఎంపీడీఓ గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

రామసముద్రంలో..

రామసముద్రం : ప్రజా సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ కుసుమకుమారి , వైస్ ఎంపీపీ రమణారెడ్డి , సింగిల్‌విండో చైర్మన్ కేశవరెడ్డి , జెడ్పీటీసీ రామచంద్రారెడ్డి తెలిపారు. మంగళవారం రామసముద్రం -1, అరికెల, మానేవారిపల్లి పంచాయతీల్లో సర్పంచ్‌లు బాలప్ప, లక్ష్మీదేవమ్మల అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. మండల కన్వీనర్ భాస్కర్‌గౌడ్, సచివాలయ కన్వీనర్ నంద, నాయకులు జయరామిరెడ్డి, కొండూరు కృష్ణారెడ్డి, కోలాహరినాథ్, గెవన్న, రెడ్డెప్ప నాయుడు, ఎంపీడీఓ నారాయణస్వామి పాల్గొన్నారు.


సత్వర సేవలు

కలకడ : గ్రామీణ ప్రాంత ప్రజలకు జగనన్న సురక్ష వరంలాంటిదని ఎంపీపీ శ్రీదేవి, జెడ్పీటీసీ సభ్యురాలు హారిక, సింగిల్‌విండో అధ్యక్షులు కమలాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని నడిమిచెర్ల, ఎర్రకోటపల్లె పంచాయతీలలోని సచివాలయం పరిధిలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. లబ్ధిదారులకు, మంజూరు పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ నల్లమ్మ, ఎంపీటీసీ సభ్యులు క్రిష్టారెడ్డి, మండల ప్రత్యేక ఆహ్వానితులు నాగమోహన్‌రెడ్డి, జిల్లా ఉద్యానవనశాఖ అధికారి రవిచంద్రబాబు, తహసీల్దార్ ప్రదీప్, ఎంపీడీఓ పరమేశ్వర్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న సురక్ష పథకంపై అవగాహన

గుర్రంకొండ : జగనన్న సురక్ష పథకం ప్రజలకు ఒక వరంలాంటిదని, ఈ పథకం పై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాల్సిన బాధ్యత వలంటీర్లపై ఉందని తహసీల్దార్ ఖాజాబీ, ఎంపీడీవో వెంకటేశులు అన్నారు. మంగళవారం మండలంలోని తరిగొండ, మర్రిపాడు సచివాలయాల్లో జగనన్న సురక్ష గ్రామసభలు నిర్వహించారు. ఈసందర్భంగా రెండు సచివాలయల పరిధిలో సురక్ష పథకానికి దరఖాస్తు చేసుకొన్న వారికి ఉచితంగా సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల స్పెషలాఫీసర్ జావీద్, సింగిల్‌విండో డైరెక్టర్ ప్రకాష్‌రెడ్డి, సర్పంచ్‌లు విశ్వనాథ్, వెంకట్రమణమ్మ, ఎంపీటీసీ యాకూబ్, రమణారెడ్డి, పంచాయతీ కార్యదర్శి కల్యాణ్, వీఆర్వో రెడ్డిశేఖర్‌లు పాల్గొన్నారు.

సేవకు సలాం



సేవలతో ప్రజా మన్ననలు



బెంగళూరులో చికిత్స పొందుతున్న లబ్ధిదారుడికి పింఛన్ ఇస్తున్న వలంటీర్ మంజునాథరెడ్డి

బి.కొత్తకోట నగర పంచాయతీ దేగానిపల్లె-2 ఎం.మంజునాథరెడ్డి వలంటీర్ విధులు నిర్వహిస్తూనే గ్రామస్తులకు సేవలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నాడు. 80 ఏళ్ల వయసున్న పి.సుబ్బమ్మ రేషన్‌కార్డు పొందలేదు. ఈ విషయం గుర్తించి వృద్ధురాలికి, పి.రామచంద్రారెడ్డి-రాధమ్మ దంపతులకు రేషన్‌కార్డు కోసం దరఖాస్తులు చేయించగా మూడురోజుల్లో మంజూరైంది. కోవిడ్‌లో గ్రామస్తులకు సేవలు అందించడమేకాకుండా పింఛన్‌దారులు ఇబ్బంది పడకుండా వారు ఎక్కడుంటే అక్కడికి వెళ్లి పింఛన్లు అందించాడు. డి.ఆంజనేయరెడ్డి బెంగళూరులో వైద్యచికిత్సలు పొందుతుండగా 120 కిలోమీటర్లు వెళ్లి పింఛన్ అందించాడు. కర్ణాటకలోని గౌనిపల్లెలో ఉన్న లక్ష్మీదేవికి పింఛన్ అందించాడు. అంతేకాదు గ్రామంలోకి వచ్చిన నెమలి, గరుడపక్షి, కొండచిలువను పట్టుకుని వాటిని అటవీశాఖ అధికారులకు అప్పగించాడు. -బి.కొత్తకోట

వలంటీర్ చొరవతో రేషన్‌కార్డు, పింఛన్



నాకు 80 ఏళ్ల వయసు ఉన్నప్పటికి ఇంతవరకు నాకు రేషన్‌కార్డు ఇవ్వలేదు. వలంటీర్ మంజునాథరెడ్డి వివరాలు తీసుకుని దరఖాస్తు చేయించాడు. ఇప్పుడు నాకు రేషన్‌కార్డు మంజూరైంది. రేషన్‌కార్డు లేనందువల్ల పథకాలు, పింఛన్ వచ్చేదికాదు. రేషన్‌కార్డు మంజూరుతో పింఛన్ కూడా మంజూరైంది. వలంటీర్ ఉండటంవల్ల కార్యాలయాల చుట్టూ తిరిగే ఇబ్బందులు తప్పినాయి. -పి.సుబ్బమ్మ, దేగానిపల్లె

అంగన్‌వాడీ కేంద్రాలను పకడ్బందీగా నిర్వహించాలి

మదనపల్లె : జిల్లాలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలను పకడ్బందీగా నిర్వహించాలని ఐసీడీయస్ పీడీ ధనలక్ష్మి సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం స్థానిక ఐసీడీయస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ, పిల్లల ఆరోగ్యం, పోషణ వివరాలు, భోజనం, విద్యాబోధనలు, ప్రీస్కూల్ యాక్టివిటీస్, 12 రకాల రిజిస్టర్ల నిర్వహణ తదితర పలు అంశాలపై సూపర్‌వైజర్లు, సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీ ధనలక్ష్మి మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల ఆరోగ్యపరిస్థితి, వారి ఎదుగుదల, వారికి అందిస్తున్న ఆహారం, నాణ్యతాప్రమాణాలు, పరిశుభ్రత మొదలగు విషయాల్లో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. గర్భిణులు, పాలిచ్చేతల్లులు, 0-6 సంవత్సరాల పిల్లలను నమోదు చేసి వారందరికీ పోషకాహారం, గుడ్లు, పాలు, వైఎస్సార్ కిట్‌ను అందించాలన్నారు. ఎస్‌డీసీ రోల్స్, ఆన్‌లైన్లో ప్రతిరోజు చేయాల్సిన ప్రీస్కూల్ హాజరు, గర్భవతుల భోజనాల వివరాలను సకాలంలో యాప్‌లో నమోదు చేయాలన్నారు. అంతకుముందు వేంపల్లె సెక్టార్ అంకిశెట్టిపల్లె అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యక్రమంలో సీడీపీఓ సుజాత, సూపర్‌వైజర్‌లు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.



సిబ్బందికి సూచనలిస్తున్న పీడీ ధనలక్ష్మి

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

పీలేరు : అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఎమ్మెల్యే మండలంలోని అగ్రహారం పంచాయతీ ఎనుమలవారిపల్లె, రామిరెడ్డిగారి పల్లె, ఎస్టీకాలనీ తదితర గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా వీధిలైట్లు, పైపులైన్లు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరడంతో గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నాలుగేళ్ల పాలనలో ఇచ్చిన హామీల్లో దాదాపు వంద శాతం అమలు చేయడం జరిగిందన్నారు. ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పిస్తూ సంక్షేమ పథకాలు అమలు అవుతున్నట్లు తెలిపారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన ప్రతి సమస్యను తక్షణం పరిష్కరించడానికి కృషి చేస్తామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు, పింఛన్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. విధి నిర్వహణలో అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది, వలంటీర్లు బాధ్యతగా పని చేయాలని ఆదేశించారు.



గడప గపపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

రాయితీతో డ్రిప్ పరికరాలు పంపిణీ

పీలేరు, కేవీపల్లె మండలంలోని పలువురు రైతులకు ప్రభుత్వ రాయితీతో డ్రిప్ పరికరాలు ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి, రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రత్నశేఖర్‌రెడ్డి, సర్పంచ్‌లు దండు జగన్‌మోహన్‌రెడ్డి, చంద్రారెడ్డి, డాక్టర్ హబీబ్‌బాషా, వైస్ ఎంపీపీ చలపతి, ఎంపీటీసీ అమరనాథరెడ్డి, నాయకులు రూపేష్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, గరుడారెడ్డి, భాస్కర్‌రెడ్డి, రమణారెడ్డి, సిద్దారెడ్డి, లోకనాథరెడ్డి, దామోదర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్టూడెంట్ ఇన్ఫో అప్‌లోడ్ తప్పనిసరి

మదనపల్లె : రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన స్టూడెంట్ ఇన్ఫో వెబ్‌సైట్‌లో అన్ని ఇంటర్ కళాశాలల యాజమాన్యాలు మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు సంబంధించి స్టూడెంట్ ప్రొఫైల్, చైల్డ్ ఇన్ఫో, యూ డైస్ ప్లస్ తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాలని తిరుపతి ఆర్ఐఓ ప్రభాకరరెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో పట్టణంలోని ప్రైవేట్, ప్రభుత్వ ఇంటర్ కళాశాలల యాజమాన్యాలు, ప్రిన్సిపాల్స్‌తో ఆర్ఐఓ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంటర్ కళాశాలలకు సంబంధించి సమీపంలోని మెయిన్‌రోడ్డులో డైరెక్షన్స్ తెలుపుతూ కళాశాల పేరు, కోడ్, ఏఏ గ్రూపుల్లో బోధన జరుపుతోంది, కళాశాలకు అనుమతులిచ్చిన జీఓ వివరాలు, ప్రిన్సిపాల్ ఫోన్ నెంబర్, లోకేషన్ వివరాలతో బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నాడు-నేడు పథకంలో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోనూ మౌలికవసతుల కల్పనకు పెద్దపీట వేస్తూ సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతోందన్నారు. ఆర్ఐఓ జీ.వి.ప్రభాకరరెడ్డిని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బాలకృష్ణమూర్తి, కృష్ణారెడ్డి సిద్ధార్థ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ ఎస్.కృష్ణారెడ్డి, అధ్యాపకులు దుశ్శాలువతో సత్కరించారు.



మాట్లాడుతున్న ఆర్ఐఓ ప్రభాకరరెడ్డి

రేపు జాబ్‌మేళా

మదనపల్లె సిటీ : స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీలో గురువారం జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణవేణి తెలిపారు. ఐసీఐసీ బ్యాంకు ఆధ్వర్యంలో జరిగే జాబ్‌మేళాకు డిగ్రీ చేసిన వారు అర్హులు. 25 సంవత్సరాలలోపు వయస్సు కలిగి ఉండాలన్నారు. అభ్యర్థులు ఒరిజనల్ సర్టిఫికెట్లుతో హాజరు కావాలని కోరారు.

నేడు మండల మీట్

గుర్రంకొండ: మండల సర్వసభ్య సమావేశం బుధవారం ఎంపీపీ సీతమ్మ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీవో వెంకటేశులు అన్నారు. మండల మీట్‌కు అధికారులు, ప్రజాప్రతినిధులు తప్పక హాజరు కావాలని ఆయన కోరారు.

చంద్రబాబు, పవన్‌లకు రాజకీయ సన్యాసం తప్పదు

పీలేరు : వచ్చే ఎన్నికల అనంతరం టీడీపీ నేత చంద్రబాబునాయుడు, ఆయన దత్తపుత్రుడు పవన్‌కల్యాణ్‌లకు రాజకీయ సన్యాసం తప్పదని వైఎస్సార్‌సీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు మహితా ఆనంద్ అన్నారు. మంగళవారం స్థానిక మార్కెట్ యార్డులో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి కట్టుబడి పని చేస్తున్న బాపట్లలో ఎమ్మెల్సీ పోతుల సునీత దిష్టిబొమ్మను దగ్ధం చేయడం హేయమైన చర్యగా పేర్కొన్నారు. నిరంతరం ప్రజలకు, ప్రభుత్వానికి వారదులుగా పని చేస్తున్న గ్రామ వలంటీర్లపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న టీడీపీ, జనసేన పార్టీ నాయకులకు వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. అరుణ, నాగరాజమ్మ, నీరజ, భాగ్యలక్ష్మీ, సఫూరా, లక్ష్మీ, ప్రభావతమ్మ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మహితా ఆనంద్

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం


పీలేరు రూరల్ : ఆర్టీసీ ఉద్యోగులందరికీ హైయర్ ఆప్షన్ పెన్షన్ విధానం అమలు జరిగేలా అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డికి రుణపడి ఉంటామని డీఎం కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక డిపో కార్యాలయం వద్ద సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగులకు 2022 జనవరి నుంచి జూలై వరకు అరియర్స్ జమ అయినట్లు తెలిపారు. ఆర్టీసీ ఉద్యోగులకు సంక్షేమానికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రికి రుణపడి ఉంటామని చెప్పారు. కార్యక్రమంలో సీఐ కె. సుబ్బమ్మ, ఎస్టీ బాబునాయక్, ఏడీసీలు హనీఫ్, రెడ్డెప్ప, కె.కె. నాయుడు, యల్లయ్య, యూనియన్ నాయకులు పీ.ఎస్.ఎం. రాజు, సి.వి. రమణ, ఖాదర్ బాషా, డి.సి. శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



సీఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఆర్టీసీ ఉద్యోగులు

చెరువులు కబ్జా చేసి పంటల సాగు

పెద్దతిప్పసముద్రం : మండలంలోని టి.సదుం పంచాయతీ ఎరబల్లి సమీపంలోని ఊడగలకుంట చెరువును కొందరు గ్రామస్తులు దర్జాగా కబ్జా చేశారు. చెరువులోని ముళ్ళ కంపలను తొలగించి ట్రాక్టర్‌తో దుక్కులు దున్ని పంటలను సాగు చేస్తున్నా పట్టించుకునే నాథులే కరువయ్యారని ఆరోపణలు వెల్లు వెత్తుతున్నాయి. చెరువులోని సుమారు 15 ఎకరాల భూమిని ఆక్రమించుకుని పంటలను సాగు చేస్తున్నా అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదని గ్రామస్తులు అంటున్నారు. రెవెన్యూ అధికారులు స్పందించి ఆక్రమణలకు గురైన ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



పంట సాగుకు సిద్ధం చేసిన చెరువు భూమి

నల్లజాతి సూర్యుడు నెల్సన్ మండేలా

వాల్మీకిపురం : నల్లజాతి సూర్యుడు నెల్సన్ మండేలా అని స్థానిక జనవిజ్ఞాన వేదిక అధ్యక్షుడు ప్రభుచరణ్ అన్నారు. మంగళవారం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో నెల్సన్ మండేలా జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెల్సన్‌మండేలా చిత్రపటానికి పూలమాలలు వేసి విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలసి ఆయన ఘననివాళులు అర్పించారు. స్వేచ్ఛ, న్యాయం, ప్రజాస్వామ్యం విలువల కోసం పోరాడిన మండేలా స్ఫూర్తిని ప్రపంచానికి చాటేందుకు ఐక్యరాజ్య సమితీ జూలై 18న నెల్సన్ మండేలా అంతర్జాతీయ దినోత్సవంగా పాటిస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ కల్పన, ఉపాధ్యాయులు రామలక్ష్మమ్మ, ధనలక్ష్మీ, గౌతమి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ నేతన్న నేస్తంకు రూ.3.10 కోట్లు మంజూరు

తంబళ్లపల్లె : చేనేత కార్మికులకు అండగా నిలిచేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన వైఎస్సార్ నేతన్న నేస్తం పథకం నియోజకవర్గానికి రు.3.10 కోట్లు మంజూరైనట్లు రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ సురేంద్రనాథ్ తెలిపారు. బి.కొత్తకోట మండలంలో 229 మంది, పెద్దమండ్యం 39 మంది, ములకలచెరువు 180 మంది, అత్యధికంగా కురబలకోట మండలంలో 497 మంది, పీటీయంలో 69 మంది, తంబళ్లపల్లెలో 281 మంది లబ్ధిదారులకు ఈ నిధులు మంజూరైనట్లు తెలిపారు. గత ఏడాది 1192 మంది చేనేత కార్మికులకు వైఎస్సార్ నేతన్న నేస్తం పథకంలో రూ.2.82 కోట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ ఏడాది మరో103 మంది లబ్ధిదారులకు అదనంగా ఈ పథకం వర్తింప చేసినట్లు తెలిపారు. చేనేత వృత్తి పెట్టుబడిగా ఒక్కో వ్యక్తికి రూ.24వేలు అందిస్తున్నట్లు తెలిపారు.

ఉపాధ్యాయులకు సన్మానం

పీలేరు రూరల్ : మండలంలోని ఎనుమలవారిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పని చేస్తూ బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, కె. శ్రీనివాసులుకు మంగళవారం పాఠశాలలో హెచ్‌ఎం వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో దుశ్శాలువలు, పూల మాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి ఉపాధ్యాయులు చేసి కృషి ఆదర్శనీయమన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సూర్యప్రకాష్, రెడ్డెప్పరెడ్డి, అన్సారీ, అమరనాథరెడ్డి, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

ఏనుగుమల్లమ్మ బంగారు ముక్కుపుడక

బి.కొత్తకోట : మండలంలోని హార్సిలీహిల్స్‌పై వెలసిన ఏనుగు మల్లమ్మకు చిత్తూరు పశ్చిమ డీఎఫ్ఓ చింత చైతన్య కుమార్‌రెడ్డి కుటుంబ సమేసమేతంగా మొక్కులు తీర్చుకున్నారు. మంగళవారం ఆలయానికి వచ్చిన ఆయన ఏనుగు మల్లమ్మకు బంగారు ముక్కుపుడక సమర్పించారు. ఆలయ ధర్మకర్త మదన్‌మోహన్‌రెడ్డి చైతన్యకుమార్‌రెడ్డిని ఘనంగా సత్కరించారు. వీరివెంట మదనపల్లె రేంజర్ మదన్‌మోహన్‌రెడ్డి, సెక్షన్ ఆఫీసర్ అడపా శివకుమార్, సిబ్బంది ఉన్నారు. అనంతరం డీఎఫ్ఓ అటవీశాఖ పర్యావరణ సముదాయంలో పర్యటించారు.

బహిరంగ ప్రకటన

మా కక్షికర్త అయిన **గంగారపు రమేష్ నాయుడు, S/o Late గంగారపు సుబ్బా రెడ్డి, R/a D.NO.16/106-3-D, శివ జ్యోతి నగర్, దిగువ కమ్మ పల్లె, మదనపల్లె టౌన్** తరఫున ఇచ్చు ప్రకటన ఏమనగా!

షెడ్యూలు దాఖలాస్తి ని గురించి పై కనిన మా కక్షికర్త అయిన **గంగారపు రమేష్ నాయుడు** తనకు హక్కు కలిగి జాయింట్ అనుభవములో ఉన్న మూడు ఎకరముల భూమికి భాగపరిష్కారము కోరి మహారాజశ్రీ మదనపల్లె 2వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు లో O.S.No. 2 / 2023 అను కేసును తన తమ్ముళ్ళు మరియు చెల్లెళ్ళు మరియు ఇతరుల పై దావా దాఖలు చేసి యున్నారు. పై దావా షెడ్యూలు దాఖలాస్తిని దావాలో తీర్మానము వరకు ఎవ్వరూ ఏలాంటి విక్రయాలు మరియు ఎలాంటి లావాదేవీలు చేయకూడదని I.A.NO.21 of 2023 అని పిటీషను దాఖలు చేసి టెంపరరీ ఇంజంక్షన్ [TEMPORARY INJUNCTION] కోరియున్నరు. మహారాజశ్రీ కోర్టు వారు "Ad-Interim Injunction" ఉత్తర్వులు జారీ చేసియున్నారు. అనగా షెడ్యూలు దాఖలాస్తి గురించి ఎటువంటి లావా దేవీలు జరప కూడదని ఉత్తర్వులు ఇచ్చి యున్నారు.

ఇందు మూలముగా యావన్మందికీ తెలియజేయడమేమనగా షెడ్యూలు దాఖలాస్తిని గురించి ఎవరైనను ప్రతివాదలతో ఎలాంటి లావా దేవీలు జరిపినను చెల్లనేరవు అని, మా కక్షికర్తక పై భాద్య పడదని, BIND కావు అని మరియు ప్రతివాదలతో ఏలాంటి లావా దేవీలు చేసినను కోర్టు ఉత్తర్వుల ఉల్లంఘన అవుతింది అని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

SCHEDULE:

Chittoor District now Annamayya District - Madanapalle Sub-District - Madanapalle Mandal - Ponnutipalem Revenue Village

- Sy.No.17/1 Ac. 1-30 Cents Ac.0-88 Cents or 0.356 Hctrs.
- Bounded on the East by land of third parties; West by Land of Krishna Murthy; North by third parties and on the South by land in Sy.No.22/A.
- Sy.No.21/2 Ac.6-70 Cents Ac. 5-70 Cents or 2.306 Hctrs.
- Bounded on the East by land of Akkulappa; West by land in Sy.No.72; North by land of Tarigonda Harinatha Reddy in Sy.No.21/2 and on the South by land in Sy.No.22.
- Sy.No.22/A Ac.3-84 Cents Ac. 2-26 Cents or 0.914 Hctrs.
- Bounded on the East by land of Krishna Murthy; West by land in Sy.No.21; North by land in Sy.No.17/1 & Sy.No.23 & Sy.No.24/A and on the South by land in Sy.No.17/1.
- Sy.No.22/B Ac.2-10 Cents Ac.2-10 Cents or 0.849 Hctrs. Full Extent
- Sy.No.70/B2 Ac.1-13 Cents Ac.1-13 Cents or 0.457 Hctrs. Full Extent
- Sy.No.70/A Ac.1-64 Cents Ac.1-64 Cents or 0.663 Hctrs. Full Extent
- Sy.No.74/A2 Ac.0-46 Cents Ac.0-46 Cents or 0.186 Hctrs. Full Extent
- Sy.No.462 Ac.1-54 Cents Ac.1-54 Cents or 0.623 Hctrs. Full Extent
- Sy.No.463 Ac.1-74 Cents Ac. 0-72 Cents or 0.291 Hctrs
- Bounded on the East by land in Sy.No.462; West by land of Subba Reddy, North by land in Sy.No.70/A and South by land in Sy.No.10/B.

SRI S.V.BHARATHWAAZ, SMT. M.N.NAGALAKSHMI, KUMARI S. BANU, ADVOCATES, MADANAPALLE